
**2. సంఖ్యా భావన పై మరింత అవగాహన కోసం మీ పాఠ్యపుస్తకంలో పేజి నెంబర్ 2 లో ఇచ్చిన రాఘవేంద్ర హోల్ సేల్ షాప్ కృత్యము చూడండి .**

రాఘవేంద్ర టోకు వర్తకుడు. అతడు వివిధ రకాల ధాన్యాలను, పప్పు దినుసులను బస్తాలలో నింపి చిల్లర వ్యాపారులకు అమ్ముతాడు. అతని షాపులో బస్తాలు క్రింది విధంగా పేర్చబడిఉన్నాయి.




**పై బొమ్మ ఆధారంగా ఇచ్చిన ప్రశ్నల యొక్క సమాధానాలు ఎలా రాయాలో తెలుసుకుందాం.**

**అ. షాప్ లో ఎన్ని కిలో గ్రాముల మొక్కజొన్న ఉంది?**

మొక్కజొన్న బస్తాలు 6 ఉన్నాయి.

కావున 6 X 100 కి. గ్రా = 600 కి.గ్రా.

**ఆ. షాప్ లో ఎన్ని కిలో గ్రాముల పంచదార ఉంది?**

పంచదార బస్తాలు ఎనిమిది ఉన్నాయి.

కావున 8 X100 కి. గ్రా. = 800 కి. గ్రా.

**ఇ. ఏయే వస్తువులు 1000 కిలో గ్రాముల కన్నా ఎక్కువ బరువును కలిగి ఉన్నాయి?**

శనగ (పుట్నాల) పప్పు, పెసరపప్పు మరియు బియ్యం బస్తాల సంఖ్య 10 కన్నా ఎక్కువ.

కావున పై వస్తువుల యొక్క బరువు 1000 కిలో గ్రాముల కన్నా ఎక్కువగా ఉంటుంది.

**ఈ. ఏ రెండు వస్తువుల బరువు కలిపితే 1500 కిలోగ్రాములకు సమానం అవుతుంది?**

గోధుమ రవ్వ + శనగపప్పు = 500 కి. గ్రా+1000 కి.గ్రా = 1500 కి. గ్రా.

(మరి కొన్ని వస్తువుల పేర్లను రాయండి)

**సూచన:** పై రెండు కృత్యాలపై మరింత అవగాహన కోసం పేజి నెంబర్ 1, 2 మరియు 3లో ఇచ్చిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలను మీరు రాయండి.